నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna Every Wednesday Free Supplement
26 ఫిబ్రవరి 2025
పేజీలు 8

**ఏఐ కేంద్రం**

హైదరాబాద్‌లో ఏఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గూగుల్ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కృత్రిమ మేధ అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది. వ్యవసాయం, విద్య, రవాణా రంగం, ప్రభుత్వం డిజిటల్ కార్యకలాపాలకు గూగుల్ ఏఐ కేంద్రం సహకరిస్తుంది.

## రోజులు-ప్రాధాన్యం

**ఫిబ్రవరి 21**

- ఏటా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాదికి 25 సంవత్సరాలు పూర్తయ్యింది.

**ఫిబ్రవరి 20**

- సామాజిక న్యాయ రోజును ఫిబ్రవరి 20న నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'సుస్థిర భవిష్యత్తుకు పరివర్తనను బలోపేతం చేయడం'.

**ఫిబ్రవరి 17**

- ఏటా ఫిబ్రవరి 17న గ్లోబల్ టూరిజం రెసిలెన్స్ డే ను ఫిబ్రవరి 17న నిర్వహిస్తారు. పర్యాటక రంగం అభివృద్ధి, ఈ రంగంలో ఉద్యోగాల కల్పనను పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం, సురక్షిత పర్యాటకం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ రోజును ఎంపిక చేశారు.

## అంతర్జాతీయం

**ఫిలిప్పీన్స్**

- తమిళ కవి, తత్వవేత్త తిరువళ్లువర్ విగ్రహాన్ని ఫిలిప్పీన్స్‌లో ఆవిష్కరించారు. ఆ దేశంలోని సెబులో ఉన్న గుల్లాస్ వైద్య కళాశాలలో ఈ విగ్రహాన్ని నెలకొల్పారు.



**కోస్టారికా**

- అనుమతి లేకుండా అమెరికాలో ఉంటున్న వారిని వెనక్కు పంపిస్తున్న నేపథ్యంలో భారతీయులకు ట్రాన్సిట్ హబ్ సౌకర్యం కల్పించేందుకు కోస్టారికా అంగీకరించింది.

**జపాన్**

- భారత్, జపాన్ మధ్య ధర్మ గార్డియన్ సైనిక విన్యాసం ఫిబ్రవరి 25న ప్రారంభమైంది. మార్చి 9 వరకు కొనసాగనుంది. ఈ విన్యాసంలో ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు అవసరమైన అంశాలను ప్రదర్శిస్తున్నారు. జపాన్‌లో అత్యంత ఎత్తయిన పర్వతం ఫ్యూజీలో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి.

## జాతీయం

**డి రెగ్యులేషన్ కమిషన్**

- పాలనలో ప్రభుత్వ పాత్రను తగ్గించేందుకు ఒక డి రెగ్యులేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సత్వర నిర్ణయాలు, పారదర్శకత పెంపుతో పాటు ప్రభుత్వ వ్యవస్థలను మరింత సరళీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

**సముద్రంలో అన్వేషణ**

- గుజరాత్‌లో ద్వారక తీరంలో సముద్ర అంతర్భాగంలో అన్వేషణను ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రారంభించింది. ప్రొఫెసర్ అలోక్ త్రిపాఠి, హెచ్‌కే నాయక్, అపరాజిత శర్మ, పూనమ్ వింద్, రాజ్‌కుమారి బార్బినా ఇందులో పాల్గొంటున్నారు. సముద్రంలో మునిగిన వివిధ సాంస్కృతిక ఆనవాళ్లను వీరు పరిశీలించనున్నారు.

**వృథా రీసైక్లింగ్**


- వృథాను రీ సైక్లింగ్ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సదస్సును న్యూఢిల్లీలో నిర్వహించారు. దేశంలో 62 మిలియన్ టన్నుల వృథా ఏటా పోగవుతుంది. వీటిని రీ సైక్లింగ్ చేయడం ద్వారా చక్రీయ ఆర్థిక వలయాన్ని సృష్టించాలన్నది నిర్ణయం. 2050 నాటికి ఈ తరహా ఆర్థిక వ్యవస్థ 2 ట్రిలియన్ డాలర్లు ఉండటంతో పాటు 10 మిలియన్ ఉద్యోగాలను సృష్టించాలి.

**ఎన్ఏకేఎస్‌హెచ్‌టీఏ**

- ఇది సంక్షిప్త రూపం- దీన్ని విస్తరిస్తే నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్‌డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్. పట్టణ భూ సర్వేలను ఆధునీకరించడం కోసం దీన్ని ప్రారంభించారు. 26 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 152 పట్టణ స్థానిక సంస్థల్లో దీన్ని అందుబాటులోకి తెచ్చారు.

**ఆర్ట్ వాల్ మ్యూజియం**

- దేశంలో తొలిసారి ఓపెన్ ఎయిర్ ఆర్ట్ వాల్



మ్యూజియాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించారు. 150 సంవత్సరాలుగా సేవలందిస్తున్న భారత వాతావరణ పరిశోధన సంస్థ పాత్రను మురాల్ చిత్రకళ ద్వారా అందరికీ అర్థమయ్యేలా చిత్రీకరిస్తున్నారు. మొత్తం 38 చిత్రాలున్నాయి.

**డిజిటల్ బ్రాండ్ ఐడెంటిటీ మాన్యువల్**

- దేశంలో డిజిటల్ పాలనను పెంపొందించేందుకు డిజిటల్ బ్రాండ్ ఐడెంటిటీ మాన్యువల్‌ను ప్రారంభించారు. దేశం నిర్వహిస్తున్న అన్ని రకాల డిజిటల్ సేవలకు ఇది వేదిక. డిజిటల్ పరమైన సేవలన్నింటినీ ఇందులో సమీకృతం చేశారు.

**ట్రయల్ గార్డ్ సిస్టమ్**

- దేశంలో తొలిసారి 'ట్రయల్ గార్డ్ ఏఐ సిస్టమ్'ను ఒడిశాలోని సిమ్లిపాల్ టైగర్ రిజర్వ్‌లో ఏర్పాటు చేశారు. వేటగాళ్లను కట్టడి చేసేందుకు ఉద్దేశించింది ఇది. వేటగాళ్లు వచ్చిన వెంటనే స్వయంగా చోదితమైన సమాచారాన్ని కేవలం 30 సెకన్ల వ్యవధిలో చేరవేస్తుంది.

**బయో బ్యాంక్**

- దేశంలో తొలిసారి ఒక జంతు ప్రదర్శనశాలలో 'బయో బ్యాంక్'ను ఏర్పాటు చేయనున్నారు. పశ్చిమబెంగాల్‌లోని పద్మజానాయుడు హిమాలయన్ జూ పార్క్‌లో ఇది రానుంది. కేంద్రం, సీసీఎంబీ, శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా దీన్ని ఏర్పాటు చేయనున్నాయి. జీవ నమూనాలను, ఆరోగ్య సమాచారాన్ని నిక్షిప్తం చేసే ప్రదేశాన్నే బయో బ్యాంక్ అంటారు.

**ఎన్‌ప్రాడ్**

- కాలం చెల్లిన ఔషధాలను సేకరించి, వాటిని పారవేసే కొత్త వ్యవస్థను కేరళ రాష్ట్రం అందుబాటులోకి తెచ్చింది. దీని వల్ల పర్యావరణ పరిరక్షణ కూడా ఉంటుంది. అలాగే ఇళ్లలో కూడా నిల్వ ఉంచుకొని కాలం చెల్లితే వాటిని సేకరించనున్నారు. ఇందుకోసం ఎన్‌ప్రాడ్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. దీని పూర్తి రూపం న్యూ ప్రోగ్రాం ఫర్ రిమూవల్ ఆఫ్ అన్‌యూజ్‌డ్ డ్రగ్స్.

**స్కూబా డైవింగ్**

- అందరూ మహిళలుండే స్కూబా డైవింగ్ టీమ్‌ను కేరళలో ప్రారంభించారు. దేశంలో ఇదే మొదటిది. ఇందులో 17 మంది ఉన్నారు. జల సంబంధిత ప్రమా



దాలు జరిగినప్పుడు వీరు తమ సేవలను అందిస్తారు.

**ఎన్ఈవీఏ**

- దీని పూర్తి రూపం నేషనల్ ఈ విధాన్ అప్లికేషన్. ఇది ఒక డిజిటల్ విధానం. శాసన సభలను కాగిత రహితంగా మార్చేందుకు ఉద్దేశించింది. ఈ విధానంలో ఉత్తరాఖండ్ చేరింది. ఇందులో చేరిన తొలి రాష్ట్రం నాగాలాండ్.

**ఢిల్లీ**

- దేశంలో తొలి ద్విముఖ నిలువు సౌర ప్లాంట్‌ను ఢిల్లీలోని ఒక్లా విహార్ మెట్రో స్టేషన్‌లో అందుబాటులోకి తెచ్చారు. కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రి దీన్ని ప్రారంభించారు.

**ఉత్తరప్రదేశ్**

- దేశంలో తొలిసారి వివిధ భాషల్లో శాసన సభ వ్యవహారాలను అందుబాటులోకి తెచ్చిన తొలి రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. అవధ్, బ్రజ్, భోజ్‌పురి, బుందేల్ ఖండ్, ఇంగ్లిష్ భాషల్లో అనువాద సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు.

**భారత పర్యటనలో ఖతార్ పాలకుడు**

- ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థాని దేశంలో ఫిబ్రవరి 17న పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు కుదిరాయి. ద్వంద్వ పన్నుల నిరోధక ఒప్పందంపై ఇరు దేశాలు సంతకం చేశాయి. ద్వైపాక్షిక వాణిజ్యం ఇరుదేశాల మధ్య ప్రస్తుతం ఉన్న 14 బిలియన్ అమెరికా డాలర్ల నుంచి రానున్న ఐదేళ్లలో 28 బిలియన్ డాలర్లకు పెంచాలని కూడా నిర్ణయించాయి.

**టీకాల ఉత్పత్తి కేంద్రం**

- దేశంలో అతిపెద్ద పశు వైద్య టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లిలో ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో రూ. 300 కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు.

## వార్తల్లో వ్యక్తులు

**జ్ఞానేశ్ కుమార్**

- భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమిస్తారు.



**రేఖా గుప్తా**

- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం చేశారు. ఆమె శాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి బందనా కుమారి (ఆప్)పై 29,595 ఓట్ల మెజారిటీతో గెలిచారు. సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, ఆతిశీ తర్వాత ఢిల్లీ సీఎంగా ఎన్నికైన నాలుగో మహిళ. ఆమె తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

**మనూ భాకర్**

- 2024 ఒలింపిక్స్‌లో రెండు పతకాలను గెలుపొందిన మనూ భాకర్‌కు ప్రతిష్ఠాత్మక బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ 2024 దక్కింది. ఆమె షూటింగ్ క్రీడాకారిణి.

**చంద్రశేఖరన్**

- టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్‌కు యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక అవార్డ్ ఇచ్చింది. గౌరవ నైట్‌హుడ్‌ను ఆయనకు ఇచ్చారు. వ్యాపార రంగంలో రాణించడంతో పాటు భారత్, యూకే మధ్య పరస్పర సంబంధాల పెంపునకు కృషి చేసినందుకు చంద్రశేఖరన్ ఈ అవార్డును గెలుచుకున్నారు.



## తెలంగాణ

**స్టార్టప్ ఒప్పందం**

- తెలంగాణలో స్టార్టప్‌ల అభివృద్ధికి టి-హబ్, బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో స్టార్టప్‌లకు, బ్రెజిల్‌లో, ఆ దేశ అంకుర సంస్థలకు అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా కృత్రిమ మేధ, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పరం సహకరించుకుంటాయి.

**గిన్నిస్ రికార్డ్**

- తెల్ల పావురం ఆకృతిలో 2111 మంది నిలుచొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారు. హైదరాబాద్ శివారు గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్



హిమాయత్ సాగర్‌లోని లార్డ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఇందుకు వేదికగా నిలిచింది. సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెల్లటి దుస్తులు ధరించిన పిల్లలు, పెద్దలు పావురం ఆకారంలో నిల్చున్నారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు సుధారెడ్డికి ధ్రువపత్రం అందజేశారు.

**స్కోచ్ పురస్కారం**

- గిడ్డంగుల నిర్వహణలో ఉత్తమ పనితీరును చూపిన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు స్కోచ్ సిల్వర్ పురస్కారం దక్కింది. సంస్థ ఎండీ కొర్రా లక్ష్మి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. సరకు నిల్వలు, ఖాళీ స్థలాల గుర్తింపు, గిడ్డంగుల కేటాయింపు, రవాణా రసీదుల జారీలో డిజిటల్ సేవలకు స్కోచ్ సిల్వర్ పురస్కారానికి ఎంపిక చేశారు.

**సలహా కమిటీ**

- తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సొసైటీకి సలహా కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వం వహిస్తారు. రాష్ట్రంలో విపత్తుల నివారణకు ప్రణాళికలు, వాతావరణ మార్పుల ప్రభావంపై విశ్లేషణ, రాష్ట్ర ఆర్థిక, సామాజిక రంగాల్లో అంతరాలు, అభివృద్ధిపై విశ్లేషణ, పైలట్ ప్రాజెక్టులు, పరిశోధనలు నిర్వహించడం ఈ సలహా కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం. కమిటీ చేసే విశ్లేషణలు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే స్వల్ప, దీర్ఘ కాలిక ప్రణాళికలకు ఉపకరిస్తాయి.

**హెచ్ఏఎం విధానం**

- రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులకు హైబ్రిడ్ యాన్యుటీ నమూనాను వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్-ఫ్రేమ్‌వర్క్‌లతో పాటు ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ విధానాల సమ్మేళనమే హెచ్ఏఎం. 2016లో దేశవ్యాప్తంగా ఈ నమూనాను ప్రవేశపెట్టారు. ఈ విధానంలో ప్రాజెక్ట్ వ్యయంలో 40% ప్రభుత్వం, మిగతా 60% ప్రైవేట్ డెవలపర్లు భరిస్తారు.

**వెదజల్లే విధానంపై ఒప్పందం**

- రాష్ట్రంలో వరి విత్తనాలు నేరుగా వెదజల్లే విధానాన్ని విస్తృతంగా చేపట్టేందుకు భారత వరి పరిశోధన సంస్థతో రాష్ట్ర వ్యవ



సాయ విశ్వ విద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వర్సిటీ పరిపాలన భవనంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విద్యాసాగర్, వరి పరిశోధన సంస్థ సంచాలకుడు మీనాక్షి సుందరం సంతకాలు చేశారు. వరిలో వెదజల్లే విధానం రైతులకు ఎంతో లాభదాయకం. సాగు వ్యయం సగం వరకు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు వస్తాయి.

**పంచాయతీల బలోపేతంలో అగ్రస్థానం**

- పంచాయతీల బలోపేతంలో దేశంలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. పంచాయతీ నిధుల పంపిణీ సూచి ఈ విషయాన్ని వెల్లడించింది. కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సమగ్ర నివేదికను విడుదల చేసింది. మొత్తం 100 పాయింట్లకు తెలంగాణ 86.19 దక్కించుకుంది.

**మూడేళ్లలో పెట్టుబడులు**

- మూడేళ్లలో రాష్ట్రం రూ 3.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించిందని, ఇందులో రూ. 74 వేల కోట్లకు పైగా కార్యరూపం దాల్చాయని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి వెల్లడించింది. 'ప్రగతిదాయక తెలంగాణలో పెట్టుబడులు, అభివృద్ధి, అపార ఎగుమతి అవకాశాలు' పేరుతో రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలపై సెంటర్ ఫర్ మానిటరింగ్ ఆఫ్ ఇండియన్ ఎకానమీ నిర్వహించిన అధ్యయన నివేదికను విడుదల చేశారు. దీని ప్రకారం 2023-24లో ఐటీ, అనుబంధ ఎగుమతుల జాతీయ సగటు 8.09% కాగా తెలంగాణలో అది 17.93%, 2027 నాటికి 23 శాతానికి చేరుతుందని అంచనా.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

